రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్

అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్సీలు కుర్మయ్యగారి నవీన్, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వాధికారులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, మేయర్లు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
- కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి

మియాపూర్ : ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్‌టీఆర్ నగర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, బీఆర్ఎస్ నాయకులు

అంతటా.. జయంతి వేడుకలు

కొండాపూర్ : చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, తదితరులు

కూకట్‌పల్లి అంబేద్కర్ వై జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, దళిత ఐక్యవేదిక నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, స్థానిక నేతలు

సుభాష్‌నగర్ డివిజన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి తదితరులు

దూలపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తదితరులు

మాదాపూర్ ఇజ్జత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, తదితరులు

హెచ్ఏఎల్ ప్రధాన గేట్ వద్ద అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నేతలు

రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో..

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న జడ్సీ అభిలాష, డీసీలు రమేశ్, కృష్ణయ్య, అధికారులు

దుండిగల్ మహేశ్వరంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, తదితరులు

సిద్ధిక్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్నకొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, తదితరులు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, సిబ్బంది

అల్లాపూర్ : పర్వత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన కార్పొరేటర్ సబీహాబేగం

కూకట్‌పల్లి కోర్టులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కమిటీ సభ్యులు

జేఎన్‌టీయూహెచ్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వీసీ కట్టా నర్సింహారెడ్డి, తదితరులు

వివేకానందనగర్ డివిజన్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు, నేతలు

మియాపూర్ డివిజన్ లో అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హైదర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, నేతలు

చలివేంద్రం ప్రారంభం

రాజారామ్ కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్, ఏప్రిల్ 14: మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాజారామ్ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... నగరంలో ఎండలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయని, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో వాహనదారులకు, పాదచారుల దాహర్తిని తీర్చినవారమవుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘునాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

కొండాపూర్, ఏప్రిల్ 14 : మాదాపూర్ లోని శిల్పారామంలో ఆదివారం శ్రీనివాస ఆర్ట్ అకాడమీ, శిల్పారామం సంయుక్త నిర్వహణలో పద్మశ్రీ, కీర్తిశేషులు శోభానాయుడు శిష్య బృందం 'శోభాభినయం' పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కృష్ణభారతి, విజయశాస్త్రీ, గురు యశోద ఠాకూర్, పద్మ హేమామాలిని, దేవదాస్, బసవ లావణ్య, వైష్ణవి, సంగీత రామ కృష్ణ, పూర్ణిమ, సుధీర్‌రావు, శ్రీదేవి ముంగర, సుజాతమూర్తి, సాయి శివరంజని నాయుడు, ఉషా గోటేటి, శోభా గోపు, ఉషా కిరణ్ శిష్య బృందాలు పాల్గొని నృత్య ప్రదర్శన చేశారు.

సీతారాముల కల్యాణానికి రామనామ తలంబ్రాలు

- పలు ఆలయాలకు అందజేయనున్న రామభక్తురాలు విష్ణు వందన

సీతారాముల కల్యాణానికి సిద్ధం చేసిన రామనామ తలంబ్రాలు

కొండాపూర్, ఏప్రిల్ 14 : చందానగర్‌కు చెందిన మల్లి విష్ణువందన ప్రతి ఏటా జరిగే సీతారాముల కల్యాణానికి రామ నామంతో లిఖించిన తలంబ్రాలను అందజేస్తున్నది. ఈఏడాది సైతం శ్రీరామ నామంతో లిఖించిన 1,22,136 తలంబ్రాలు (బియ్యపు గింజలు) ఈ నెల 17న జరగనున్న సీతారాముల కల్యాణానికి అయోధ్యతో పాటు పలు ఆలయాలకు అందజేయనున్నట్లు తెలిపింది. 2016లో ప్రారంభించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నేటికీ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 8,75,000 బియ్యపు గింజలపై జైశ్రీరామ్ రాసి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలోని 38 ఆలయాలకు రాములోరి కల్యాణం సందర్భంగా తలంబ్రాలుగా అందించినట్లు విష్ణువందన తెలిపారు.

పోగొట్టుకున్న బంగారం.. అందజేసిన పోలీసులు

జీడిమెట్ల, ఏప్రిల్ 14 : ఆటోలో మర్చిపోయిన బంగారాన్ని జీడిమెట్ల పోలీసులు తిరిగి బాధితుడికి అందజేశారు. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం గండిమైసమ్మకు చెందిన చందర్ అనే వ్యక్తి తన కూతురు చికిత్స కోసం గండిమైసమ్మ నుంచి షాపూర్ లక్ష్మణ్ ఆసుపత్రికి ఆటోలో వచ్చి దిగే సమయంలో బ్యాగ్ మర్చిపోయి వెళ్లాడు. అనంతరం బ్యాగ్ పోయిందని గుర్తించిన చందర్ వెంటనే జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీసీటీవీ పుటేజీలో ఆటోను గుర్తించిన పోలీసులు డ్రైవర్‌ను విచారించి బ్యాగ్‌ను, రెండు తులాల బంగారాన్ని స్వాధీనం చేసు కుని ఆదివారం బాధితుడు చందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చందర్ జీడిమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

'కూకట్‌పల్లి'లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ,ఏప్రిల్ 14: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతు బజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) ఇలా ఉన్నాయి. టమాట-15, వంకాయ -18, బెండకాయ -35, పచ్చిమిర్చి - 50, బజ్జి మిర్చి-23, కాకరకాయ-35, బీరకాయ-45, క్యాబేజి-21, ఫ్రెంచ్‌బీన్స్-55, క్యారెట్ -28, కాలీ ఫ్లవర్ -18, దొండ-18, చిక్కుడు-50, గోరుచిక్కుడు-28, బీట్‌రూట్-19, క్యాప్సి కం- 65, ఆలుగడ్డ -32, కీరా-18,దోసకాయ-15, సొరకాయ -9, పొట్లకాయ(1)-18, కందగడ్డ-65, ఉల్లి పొరక-45, ఉల్లిగడ్డ -22, మామిడికాయ- 10 నుంచి 15,అరటికాయ -8 నుంచి 9,చామగడ్డ-35, ముళ్లంగి (1)-4 నుంచి 5, మొరంగడ్డ -21, గుమ్మడికాయ- 40, నిమ్మకాయలు- 55 నుంచి 60, మునగకాయ-4 నుంచి 5, బొప్పాయి-40, ఎండుమిర్చి 200,అల్లం 180, వెల్లుల్లి 220, చింతపండు రూ.140 లుగా ఉన్నాయి.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు

- ఎన్నికల విధుల్లో 19,448 సిబ్బంది
- మొత్తం 3,228 పోలింగ్ కేంద్రాలు

మేడ్చల్, ఏప్రిల్14(నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల పర్వానికి గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు.ఓటరు నమోదు మొదలు అభ్యర్థుల నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ వరకు ఏర్పాట్లపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. దేశంలో అతిపెద్దదైన మల్కాజిగిరిపై దేశవ్యాప్తంగా వివిధపార్టీల దృష్టి ఉంటున్న క్రమంలో ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి న సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేస్తున్నారు.

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోకి వచ్చే మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్బీనగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల వారీగా అస్టిసెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తయింది. మేడ్చల్ నియోజకవర్గానికి వెంకట్ ఉపేందర్ రెడ్డి(కీసర-ఆర్డీవో), మల్కాజిగిరి ఎన్. రవి కుమార్(జోనల్ కమీషనర్-సికింద్రాబాద్), కుత్బుల్లాపూర్ సైదులు పులి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), కూకట్‌పల్లి అభిలాష అభినవ్(జోనల్ కమిషనర్-కూకట్‌పల్లి), ఉప్పల్ అభిషేక్ అగ్యస్త(అడిషనల్ కలెక్టర్-మేడ్చల్), ఎల్బీనగర్(పి. ముకుంద్‌రెడ్డి(జోనల్ కమిషనర్-ఎల్బీనగర్), కంటోన్మెంట్ మధుకర్‌నాయక్) సీఈవో-కంటోన్మెంట్ బోర్డు)లను ఎఆర్వోలుగా నియమించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధికి ఆర్ఓగా కలెక్టర్ గౌతమ్ బాధ్యతలను నిర్వహించనున్నారు.

విధుల్లో 19,448 సిబ్బంది

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇందులో ఎన్నికల నిర్వహణకు 19,448 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. పార్లమెంట్ పరిధిలో 3,228 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మేడ్చల్‌లో 591, మల్కాజిగిరిలో 418, కుత్బుల్లాపూర్‌లో 592, కూకట్‌పల్లిలో 417, ఉప్పల్‌లో 407, ఎల్బీనగర్‌లో 571, కంటోన్మెంట్‌లో 282 పోలింగ్ కేంద్రాలకు అవసరమయ్యే సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందిని నియమించనున్నారు. పీఓను నియమించి ఈవీఎంలు, వీవీప్యాట్లు పోలింగ్ కేంద్రాలకు తరలించి ఓటింగ్ పూర్తయిన తర్వాత స్ట్రాంగ్ రూంలకు తరలించే వరకు పూర్తి బాధ్యత వహిస్తారు.

అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అగ్నిమాపక వారోత్సవాల్లో పాల్గొన్న జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది

జీడిమెట్ల, ఏప్రిల్ 14 : డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. వారోత్సవాల్లో కేంద్ర అగ్నిమాపక అధికారి వి.సుభాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎటువంటి అగ్నిప్రమాదం జరిగినా తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 101కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాల్లో ప్రాణాలకు తెగించి పోరాడి అమరులైన వారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారవేత్త విష్ణుప్రియకు ఉగాది పురస్కారం

బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పురస్కారాలు అందజేశారు. మాదాపూర్ డివిజన్ మాతృశ్రీనగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, నిశ్చయం గ్రూప్ సీఈఓ విష్ణుప్రియకు హైకోర్టు న్యాయమూర్తి సుధా చేతుల మీదుగా విశ్వగురు అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు.
- మాదాపూర్

మిల్లెట్స్ న్యూస్‌పోర్టల్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఐఐఎంఆర్ డైరెక్టర్ తారా సత్యవతి

కొండాపూర్, ఏప్రిల్ 14 : ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో మిల్లెట్స్‌ను ఆహారంగా చేర్చుకోవాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ తారా సత్యవతి అన్నారు. ఆదివారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో మిల్లెట్స్ న్యూస్ (www.millets.news) పోర్టల్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ఉరుకుల పరుగుల జీవితంలో ఆహార సమతుల్యత సరిగా లేక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీనికి తోడు మార్కెట్‌లోని కల్తీ ఆహారంతో నష్టం చేకూరుతుందని, వీటికి విరుగుడుగా మిల్లెట్స్‌ని ఆహారంలో చేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో సంపూర్ణ ఆరోగ్యవంతులే మిక్కిలి సంతోషపరులని, ధనవంతులని అన్నారు. కార్యక్రమంలో వెబ్ పోర్టల్ రూపకర్త శ్రీనివాస్ శర్కడం, తదితరులు పాల్గొన్నారు.

గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో ఉగాది వేడుకలు

గణపతి సచ్చిదానంద స్వామి ఆశీర్వాదం తీసుకుంటున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, ఏప్రిల్ 14 : దుండిగల్ లోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో జరుగుతున్న క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకల్లో ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గణపతి సచ్చిదానంద స్వామి ఆశీర్వదించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. దైవ చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్‌గార్గె

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్‌గార్గె నియమితులయ్యారు. ఆదివారం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. పార్టీ శ్రేణులు, అభిమానులు శ్రీనివాస్‌గార్గె శాలువాతో సత్కరించారు. పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

జీడిమెట్ల, ఏప్రిల్ 14: జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధి గాంధీనగర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఐడీపీఎల్-జగద్గిరిగుట్ట రోడ్డు గాంధీనగర్ వివేకానందా విగ్రహం వద్ద సుమారు 35 ఏండ్ల వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృత దేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.